BREAKING EDITION
బ్రేకింగ్ ఎడిషన్

Follow: @ANNTELUGU
మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ 21-01-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
ANN తెలుగు

# ఎమ్మెల్యే గూడెంకు నిరసన సెగ

**రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు**

- పటాన్ చెరు కాంగ్రెస్ లో రచ్చరచ్చ
- మంత్రి దామోదర్ రాజనర్సింహ వచ్చాక రోడ్డు ప్రారంభించాలని పట్టుబట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు
- కాంగ్రెస్ కార్యకర్తలపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆగ్రహం
- మహిపాల్ రెడ్డి వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు



పటాన్ చెరు కాంగ్రెస్ లో రచ్చరచ్చ జరిగింది. ఐడిఏ బొల్లారంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని సొంత పార్టీ నాయకులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీ వారికి మద్దతు తెలుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శిలాఫలకం పై కొంతమంది పేర్లు లేకపోవడం, మంత్రి దామోదర రాజనర్సింహ వచ్చాకే ప్రారంభించాలని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అడ్డుకున్నారు. బొల్లారం కాంగ్రెస్ లో మొదటి నుండి వర్గపోరు ఉన్నదని ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం నాయకులు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని అడ్డుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యే కార్యక్రమంను బాయ్ కాట్ చేసి కొంతమంది నేతలు కార్యక్రమం మధ్యలో నుంచి వెళ్లిపోయారు. తనను అడ్డుకున్న నేతలపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆగ్రహం ప్రదర్శించారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితిని సద్దుమణిగింది.



**పేదల భూములు కబ్జాచేస్తారా అంటూ భగ్గు**

**చితకబాది పంపిన బీజేపీ కార్యకర్తలు**

# ఈటల దాడి...

**రియల్ ఎస్టేట్ బ్రోకర్ చెంప చెల్లు**

**మేడ్చల్ మల్కాజిగిరి, మహా:** రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.పేదల భూములు కబ్జా చేస్తూ తమ భూములంటూ అడిగిన పేదలపై దాడికి దిగిన వారిని బెదిరించడంతో ఈటల రంగప్రవేశం చేశారు. ఈటలే నేరుగా చేయిచేసుకోవడంతో బీజేపీ కార్యకర్తలు కూడా చేతులకు పని చెప్పి బ్రోకర్లను తరిమారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## 16 మంది మావోయిస్టులు హతం

- ఒడిస్సా చీఫ్ చలపతి హతం

**నక్సలిజానికి ఇవి చివరిరోజులు- కేంద్రమంత్రి అమిత్ షా సంచలన ప్రకటన**



**మహా:** ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులోని జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మంగళవారం హతమయ్యారు. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కి చేరిందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 16మంది మృత దేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పుర్ జోన్ ఐజీ అమ్రేశ్ మిశ్ర వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా జనవరి 19 రాత్రి ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు అధికారి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డ్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , ఛత్తీస్‌గఢ్ కోబ్రా, ఒడిశా స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ , భద్రతా సిబ్బంది ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు ఆయన చెప్పారు. సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మరణించగా, ఒక కోబ్రా జవాన్ గాయపడ్డారు. చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో ఆయనను రాయ్‌పుర్‌కు తరలించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్ద మొత్తంలో తుపాకులు, మందుగుండు సామగ్రి, ఐఈడిలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు మంగళవారం ఉదయం కూడా కాల్పులు కొనసాగగా, 12 మంది నక్సల్స్ హతమయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**పెద్ద ఎత్తున సామాగ్రి స్వాధీనం**

ఇప్పటివరకు 14 మందికి నక్సలైట్ల మృత దేహాలను స్వాధీనం చేసుకున్నామని గరియాబాద్ ఎస్పీ నిఖిల్ రఖేచా తెలిపారు. అందులో కోటి రూపాయల రివార్డు ఉన్న నక్సలైట్ కేంద్ర కమిటీ సభ్యుడు జయరామ్ అలియాస్ చలపతి మృతదేహం కూడా ఉందని చెప్పారు. ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ వంటి ఆటోమేటిక్ ఆయుధాలు సహా పెద్ద మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

**నక్సలిజానికి మరో బలమైన దెబ్బ**


అయితే ఒడిశాఛత్తీస్‌గఢ్ సరిహద్దులో 14మంది నక్సల్స్ హతమవ్వడం నక్సలిజానికి మరో గట్టి దెబ్బగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. "నక్సలిజానికి మరో దెబ్బ. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించడంలో మన భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. నక్సలిజానికి ఇవి చివరిరోజులు. సీఆర్‌పీఎఫ్, ఎస్ఓజీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఒడిశాఛత్తీస్‌గఢ్ సరిహద్దులో సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 14మంది నక్సలైట్లను మట్టుబెట్టారు" అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

# దిల్ రాజు బ్యాంకు లాకర్ ఓపెన్

**దిల్‌రాజు ఇళ్లు, మైత్రీ మూవీ మేకర్స్ కార్యాలయాల్లో ఐటీ సోదాలు**

**ఏకకాలంలో 55 బృందాలతో ఐటీ సోదాలు.. మ్యాంగో మీడియా సంస్థపై కూడా..**





**హైదరాబాద్, మహా:** ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు కార్యాలయాలు, నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ తెల్లవారుజాము నుంచి తనిఖీలు కొనసాగుతున్నట్లు ఐటీ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు మైత్రీ మూవీస్ కార్యాలయంతో పాటు, పుష్ప 2 చిత్ర నిర్మాత నవీన్ యెర్నేని నివాసంలో కూడా ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మ్యాంగో మీడియా సంస్థలపై కూడా దాడులు జరుగుతున్నాయి.

**55 బృందాలతో ఐటీ సోదాలు**

ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా ఏకంగా 55 ఐటీ బృందాలతో సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు కేసు నమోదు చేసిన ఐటీ అధికారులు ఇవాళ సోదాలు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాలు భారీ బడ్జెట్‌తో నిర్మించడం, వాటికి వస్తున్న రిటర్న్‌లు కూడా భారీగా ఉండటంతో వీరు చెల్లించిన ఆదాయపు పన్నుకు, వీరికి వస్తున్న రాబడులకు పొంతన లేకపోవడంతో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఐటీ వర్గాలు చెబుతున్నాయి. ఐటీ రిటర్న్లో వీరు చూపించిన మొత్తానికి వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఈ చిత్రాల నిర్మాణాలకు అయిన ఖర్చులు, వస్తున్న ఆదాయాలు తరచూ మీడియాలో కూడా వస్తుండటంతో వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని, ఐటీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దిల్ రాజు భార్య తేజస్వినితో వెళ్ళి బ్యాంకు లాకర్ కూడా ఓపెన్ చేసి చూశారు. తనిఖీలు ముగిసిన తరువాత ఈ ఐటీ బృందాలు స్వాధీనం చేసుకునే పత్రాలు, ఇతరత్రా పరిశీలన తర్వాతే ఐటీ ఎగవేత జరిగిందా? లేదా? అన్నది వెల్లడవుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.